వచ్చే నెలలో 'తెలంగాణ కార్నివాల్'

లోగో సీడీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18: తెలంగాణలోని పుణ్య క్షేత్రాలు, పర్యాటక కేంద్రాలు, లలిత కళలు, హస్తకళలు, పండుగలు, వంటకాలు, సంప్రదాయాలు.. ఇలా అన్నీ ఒకే ప్రాంగణంలో కనిపించేలా తెలంగాణ కార్నివాల్ కార్యక్రమం వచ్చే నెల 15, 16 తేదీల్లో కొత్తగూడెంలో జరగనుంది. సెలబ్రిటీ సొసైటీ నిర్వహించనున్న ఈ కార్యక్రమ లోగోను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. నిర్వాహక కమిటీ సభ్యులు మద్దెల శివకుమార్, అల్లి శంకర్, తాండూరు ధన్‌రాజ్, బండి శుభాకర్, ఆళ్ల రాఘవ, గ్రంథి శశికళ, కొచ్చర్ల కమలారాణి పాల్గొన్నారు.

నేడు కొత్తగూడెంలో బీఆర్ఎస్ సమావేశం

అశ్వారావుపేట/ఇల్లెందు, అక్టోబర్ 18: బీఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశం కొత్తగూడెంలోని కార్యాలయంలో శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మెచ్చా నాగేశ్వరరావు(అశ్వారావుపేట), బానోత్ హరిప్రియానాయక్(ఇల్లెందు) వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. దీనిని పార్టీ శ్రేణులు జయప్రదం చయాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యలపై ఈ సమావేశం చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తుందని పేర్కొన్నారు.

జయప్రదం చేయండి

టేకులపల్లి/దమ్మపేట/అన్నపురెడ్డిపల్లి/బూర్గంపహాడ్/అశ్వాపురం/ఆళ్లపల్లి, అక్టోబర్ 18: బీఆర్ఎస్ జిల్లా స్థాయి సమావేశాన్ని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని మండలాల బాధ్యులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్(ఇల్లెందు), దొడ్డా రమేష్(దమ్మపేట), బోయినపల్లి సుధాకర్‌రావు(అన్నపురెడ్డిపల్లి), గోపిరెడ్డి రమణారెడ్డి (బూర్గంపహాడ్), కోడి అమరేందర్ (అశ్వాపురం), పాయం నర్సింహారావు (ఆళ్లపల్లి) కోరారు. వారు శుక్రవారం విలేకరులతో వేర్వేరుగా మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియానాయక్, వనమా వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొంటారని చెప్పారు.

ఏటీఎం నగదు అందజేత

నగదును బాధితునికి అందజేస్తున్న ఈవో

బూర్గంపహాడ్, అక్టోబర్ 18: ఏటీఎంలో డ్రా చేసిన నగదును బాధితునికి అందజేసిన ఘటన శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో జరిగింది. పాత సారపాకకు చెందిన చెలికాని అఖిల్ 7వ తేదీన ఈస్ట్‌గేట్ ఏటీఎంలో రూ.10వేలు డ్రా చేశాడు. ఏటీఎం మిషన్ నుంచి ఎంతకీ డబ్బులు రాకపోవడంతో ఏటీఎం కార్డు తీసుకెళ్లాడు. పంచాయతీ కార్యాలయంలో బిల్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న భూక్యా ప్రవీణ్ ఏటీఎంకి వెళ్లగా నగదు కనిపించింది. ఈ విషయాన్ని అతడు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశాడు. బాధితుడు అఖిల్ శుక్రవారం పంచాయతీ కార్యాలయానికి రావడంతో అతనికి రూ.10వేల నగదును బిల్ కలెక్టర్ ద్వారా ఈవో కంది మహేశ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి కలిసి అందజేశారు.

పశువులకు 'గాలికుంటు' నివారణ టీకాలు

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18: మండలంలోని అనంతారం, దిబ్బగూడెం, రామన్నగూడెం, పండువారిగూడెం, మల్లాయిగూడెం గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను శుక్రవారం వినాయకపురం, నారాయణపురం పశు వైద్యశాలల అధికారులు=సిబ్బంది వేర్వేరుగా వేశారు. వ్యాధి కారణాలు-నివారణపై పశువుల యజమానులకు అవగాహన కల్పించారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB.No. 30 of 2024
Between:-
M/s. Margadarsi Chit Fund Private Limited, Ramagundam. ...Disputant
AND
DADI MURALI & Others ...Opponents
NOTICE
To,
O-5. MURUKUNTLA SANDEEP, S/o. M. SHANKAR, Qr.No. T2-153, Bombay Colony, Manuguru Dist: Bhadradri Kothagudem.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.

సామరస్య వాతావరణాన్ని చెడగొట్టొద్దు

రామవరం, అక్టోబర్ 18: భిన్న మతాలు, విభిన్న సంస్కృతులతో కూ డిన మన సమాజంలోని సామరస్య వాతావరణాన్ని చెడగొట్టరాదని రుద్రంపూర్, రామవరం జమాతే ఇస్లామి హింద్ సభ్యుడు అబ్దుల్ బాసిత్ అన్నారు. హైదరాబాద్‌లో ము త్యాలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనను నిరసిస్తూ శుక్రవారం నమాజ్, అనంతరం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి దుష్కృత్యాలను సహించకూడదని అన్నారు. ''ఇస్లాం అంటేనే శాంతి. ద్వేషించే వారిని ప్రేమించాలి. చెడును బల ప్రయోగంతోనైనా ఆపాలి. మహ్మద్ ప్రవక్త చెప్పింది ఇదే'' అని వివరించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
Classifieds

PLOT FOR SALE
★గజం: **2,500/-** నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TS28TB1865 BAJAJ RE CNG BS6-2023. 2). TS28TB1595 BAJAJ RE CNG BS6-2023. 3). TS28TA7541 APE LD BS6- 2022. 4). TS28TA8903 BAJAJ DIESEL BS6- 2021. 5). TS28TA8005 BAJAJ DIESEL BS6-2022.
Cell:7337394783
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం చేస్తే సహించం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్

భద్రాచలం, అక్టోబర్ 18: ఆలయ అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం చేస్తే సహించబోమని బీఆర్ఎస్ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ హెచ్చరించారు. ఐటీడీఏ పీవో రాహుల్, ఆలయ ఈవో రమాదేవి, పంచాయతీ ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం 349 జీవో ప్రకారం రూ.69 కోట్లు కేటాయించిందన్నారు. ఆలయ పరిసరాల్లో ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న పేదలందరికీ నివాస గృహాలు, చిరు వ్యాపారాలు కోల్పోకుండా వారికి షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలన్నారు. 2013 పునరావాస చట్టం ప్రకారం అధికారులు తమకు ఇస్తామన్న 70 గజాల్లో ఇంటి నిర్మాణం సరిపోదని, మెరుగైన ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా తమ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఆలయ పరిసరాలకు సమీపంలో నే కాంప్లెక్స్ ఉండేలా చూడాలని, అప్పుడే మా స్థలాలను రామాలయ అభివృద్ధికి ఇస్తామని పేర్కొన్నారు. అనంతరం బాధితులు, ఆయా పార్టీల నాయకుల వినతులను ప్రత్యేకాధికారి స్వీకరించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామన్నారు. గ్రామసభలో డీఎల్‌పీవో సుధీర్, ఆయా పార్టీల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

టేకులపల్లి, అక్టోబర్ 18: మండలంలోని నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు శనివారం అంతరాయం ఉంటుందని ఏఈలు హెచ్.దేవ, పి.బుజ్జి కన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. టేకులపల్లి, బోడు, కోయగూడెం, బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మతు పనుల కారణంగా ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

నేడు బూర్గంపహాడ్‌లో..

బూర్గంపహాడ్, అక్టోబర్ 18: సారపాక 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటెన్స్‌లో భాగంగా ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ట్రాన్స్‌కో ఏఈ గుర్రం ఉపేందర్ శుక్రవారం తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఆళ్లపల్లి, అక్టోబర్ 18: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఎంఈవో ఈసం శాంతారావు అన్నారు. మండలంలోని రామాంజిగూడెం పంచాయతీ తునికిబండల పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు ఇస్లావత్ నరేశ్, మల్కం సమ్మక్కను గ్రామస్తులు, ఉపాధ్యాయులు శుక్రవారం సన్మానించారు.

విలీన కరపత్రం ఆవిష్కరణ

కరపత్రం ఆవిష్కరించిన నాయకులు

టేకులపల్లి, అక్టోబర్ 18: టీయూసీఐలో ఐఎఫ్‌టీయూ(ఇఫ్టూ) విలీన సభ ప్రచార కరపత్రాన్ని కోయగూడెం ఉపరితల గనిలో శుక్రవారం ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న ఆవిష్కరించారు. కేటీసీ కార్యదర్శి జర్పుల సుందర్, నాయకులు సాగర్, ఉపేందర్, రమేష్, నజీర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 18: టీయూసీఐలో ఇఫ్టూ విలీన సభ హైదరాబాద్‌లో ఈ నెల 20న ఉంటుందని ఇఫ్టూ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి చెప్పారు. దీనిని కార్మికులంతా జయప్రదం చేయాలని కోరారు. కొత్తగూడెంలో శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు మధుసూదన్ రెడ్డి, పెద్దబోయిన సతీష్, ఏదులాపురం గోపాలరావు, గోనెల రమేష్, చంద్రశేఖర్, పాయ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చేప పిల్లల పంపిణీ ప్రారంభం

చేప పిల్లలను పంపిణీ చేస్తున్న జిల్లా మత్స్య శాఖాధికారి

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 18: చేప పిల్లల అభివృద్ధి పథకం కింద చేప పిల్లల పంపిణీని జిల్లా మత్స్య శాఖాధికారి మహ్మద్ ఇతిహాస్ అహ్మద్ శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ధన్‌సింగ్‌తో కలిసి ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

పాల్వంచ డీఎస్పీ సతీశ్‌కుమార్

యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న డీఎస్పీ సతీశ్‌కుమార్

బూర్గంపహాడ్, అక్టోబర్ 18: మత్తు పదార్థాలకు యువత బానిస కావొద్దని పాల్వంచ డీఎస్పీ సతీశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తెల్లవారు జామున సారపాక గాంధీనగర్‌లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానితులుగా ఉన్న ప్రతి ఇంటిని పరిశీలించి డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేయించారు. అపరిచిత వ్యక్తులు, అనుమానితుల వివరాలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎలాంటి పత్రాలు లేకుండా ఉన్న ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. కార్డెన్ సెర్చ్‌లో పాల్వంచ సీఐ వినయ్‌కుమార్, బూర్గంపహాడ్, ములకలపల్లి, పాల్వంచ రూరల్, కొత్తగూడెం టౌన్ ఎస్సైలు రాజేశ్, కిన్నెర రాజశేఖర్, సురేశ్, విజయ, టాస్క్‌ఫోర్స్ సీఐ రమాకాంత్, ఎస్సై జలకం ప్రవీణ్‌తో పాటు ఏఎస్సైలు, మహిళా ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు, 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేషనల్ అథ్లెటిక్స్‌లో గిరిజన విద్యార్థిని ప్రతిభ

శ్రీతేజ

భద్రాచలం, అక్టోబర్ 18: భద్రాచలం గిరిజన గురుకుల బాలికలు చదువులోనే కాదు ఆటల్లో కూడా ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో రెండు రోజులుగా జరుగుతున్న 35వ సౌత్‌జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హెచ్ఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి.శ్రీతేజ 4,663 పాయింట్లతో ప్రథమస్థానంలో నిలిచి అండర్-18 విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. 100 మీటర్ల హర్డిల్, హైజంప్, షాట్‌పుట్, 200 మీటర్ల రన్, లాంగ్ జంప్, జావలిన్ త్రో, కిలోమీటరు తదితర ఏడు ఈవెంట్లలో శ్రీతేజ రాణించడం విశేషం. గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థినిని ఐటీడీఏ పీవో రాహుల్, ఆర్‌సీవో నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సిబ్బంది అభినందించారు.

డ్వాక్రా మహిళలకు అవగాహన

మాట్లాడుతున్న డీఎస్పీ రెహమాన్

చుంచుపల్లి, అక్టోబర్ 18: మండలంలోని గౌతంపూర్ డ్వాక్రా మహిళలకు డ్రగ్స్, మహిళల భద్రత, సైబర్ నేరాలు, డయల్ 100 తదితరాంశాలపై డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ శుక్రవారం అవగాహన కల్పించారు. మహిళల భద్రత పోలీసుల బాధ్యతని, అన్నారు. మహిళల రక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. సింగరేణి సేవాసమితి ప్రగతి గ్రామ సమాఖ్య వీవోఏ పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టూటౌన్ ఎస్సై సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ పోస్టర్ ఆవిష్కరణ

ఇల్లెందు: పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

టేకులపల్లి, అక్టోబర్ 18: ఈ నెల 21న ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్‌లో జరిగే పీడీఎస్‌యూ అర్ధశతాబ్ది ఉత్సవాల సభ వాల్ పోస్టర్‌ను జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేష్ ఆవిష్కరించారు. మండలంలోని సులానగర్ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లెందులో..

ఇల్లెందు, అక్టోబర్ 18: ఇల్లెందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టర్‌ను పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు కె.వివేక్ శుక్రవారం ఆవిష్కరించారు. నాయకులు పి.పవన్, కల్యాణ్, రామ్, కీర్తి పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా టీటీ ఎంపికలు

ఖమ్మం సిటీ, అక్టోబర్ 18 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 విభాగంలో ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగాయి. వాటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వాసిరెడ్డి నరేష్‌కుమార్ ప్రారంభించారు. పోటీలకు దాదాపు 100 మంది బాల, బాలికలు హాజరవగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టీటీ అసోసియేషన్ కార్యదర్శి సాంబమూర్తి, వివిధ క్రీడల నిర్వాహకులు, కోచ్‌లు ప్రేమ్ నిరంజన్, మహ్మద్ మతిన్ పాల్గొన్నారు.

అండర్-17లో ఎంపికైన బాలురు

పరిటాల జ్వలిత్, ఎస్‌కే ఫయాజ్, జీ చార్విక్, ఆర్ రామ్‌సాకేత్, హితేష్ శ్రీరంగ, సీహెచ్ కేతన్ సాయి(స్టాండింగ్), ఎండీ ఆనస్ (స్టాండింగ్), పీ మోహిత్ కృష్ణ (స్టాండింగ్)

అండర్-17లో ఎంపికైన బాలికలు

- పీ వనశిక, బీ సాయి శివాని, జీ చంద్రికరాణి, ఏ ప్రవస్య, జీ సిరి, కే నవ్య, ఎం ధరణి, బీ అఖిల, కే స్పందనచంద్ర .

20న అండర్-14 ఖోఖో పోటీలు

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో అండర్-14 ఖోఖో జిల్లా స్థాయి ఎంపికలను ఈ నెల 20వ తేదీన నిర్వహిస్తున్నామని ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు కేవీఎన్ మూర్తి, వాసిరెడ్డి నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా బాలబాలికలు మాత్రమే హాజరుకావాలని, ఎంపికైన వారిని ఈ నెల 28 నుంచి కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట, అక్టోబర్ 18: నియోజకవర్గ అభివృద్ధికి ఆర్అండ్‌బీ శాఖ నుండి నిధులు కేటాయించాలని కోరుతూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం సచివాలయంలోని చాంబర్‌లో వినతిపత్రం ఇచ్చారు. నియోజకవర్గంలోని ఆర్అండ్‌బీ సంబంధ సమస్యలను మంత్రికి వివరించారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన తెల్లం

భద్రాచలం, అక్టోబర్ 18: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శుక్రవారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గంలో పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. మంత్రికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ సహకారంతో నిధులు కేటాయిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెల్లం తెలిపారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, అక్టోబర్ 18: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5 కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్య పూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి కల్యాణం నిర్వహించారు.

రామయ్యను దర్శించుకున్న సినీ హీరో సుమన్

రామయ్య సన్నిధిలో సినీ నటుడు సుమన్

భద్రాచలం, అక్టోబర్ 18: భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సుమన్ శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సుమన్‌కు స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించగా అర్చకులు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. లక్ష్మీతాయా రు అమ్మవారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు జరిపారు.

నన్నపనేని పాఠశాలను సందర్శించిన సుమన్

రామాలయంలో స్వామివారి దర్శనం అనంతరం హీరో సుమన్ పట్టణంలోని నన్నపనేని మోహన్ స్కూల్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులతో ముచ్చటించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నన్నపనేని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకపక్షంగా ఇందిరమ్మ కమిటీ

చంద్రుగొండ, అక్టోబర్ 18: మండలంలోని పోకలగూడెం పంచాయతీలో ఇందిరమ్మ కమిటీని ఏకపక్షంగా వేశారని కాంగ్రెస్ నాయకులు ధరావత్ శివ, అజ్మీరా వస్రాం, ఇస్లావత్ కిషన్ ఆరోపించారు. వారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను, నాయకులను గుర్తించకుండా, కొందరు పైరవీకారులు చెప్పిన వారితో కమిటీ వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కమిటీని రద్దు చేయాలని, కొత్తది వేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

మాట్లాడుతున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వరావు

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 18: కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా అధ్యాపకులు కృషి చేయాలని, వచ్చే విద్యా సంవత్సరంలో మరింతమంది విద్యార్థులను చేర్పించాలని జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరావు కోరారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల హాజరును, విద్యా నైపుణ్యాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ అనిత, ఏజీఎంవో అరవింద్ పాల్గొన్నారు.

మంచినీటి సహాయకులకు శిక్షణ

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 18: గ్రామ మంచినీటి సహాయకులకు ఈ నెల 18 నుంచి 22 వరకు శిక్షణ ఉంటుందని ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మురళీకృష్ణ తెలిపారు. మండలంలోని సుభాష్‌నగర్ వద్ద గల కోరగుట్ట మిషన్ భగీరథ కార్యాలయంలో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో చిన్న చిన్న మంచినీటి సమస్యలను ఎలా పరిష్కరించాలో ఈ శిక్షణలో వివరించనున్నట్లు చెప్పారు. ఇంజినీర్లు బాలాజీ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి.. ఏడుగురిపై కేసు

ఇల్లందు రూరల్, అక్టోబర్ 18: పాత కక్షల నేపథ్యంలో ఓ రిపోర్టర్‌పై కొందరు దాడి చేశారు. ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపిన వివరాలు.. ఇల్లందు మండలం రాగబోయినగూడెం గ్రామస్తుడైన నిట్ట సుదర్శన్, ఓ పత్రికకు విలేకరిగా పనిచేస్తున్నారు. ఆయన గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఇల్లందు మండలం జగదాంబ గుంపులోని తన బంధువులకు చెందిన షాపు వద్దకు బైక్‌పై వెళ్తుండగా కొందరు వెంబడించి దాడి చేశారు. సుదర్శన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సమాచారంతో సీఐ సత్యనారాయణ వెంటనే అక్కడకు చేరుకుని, స్థానికుల సాయంతో ఇల్లందు ప్రభుత్వ ఆస్పత్రికి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ దాడి జరిగింది. బాధితుడి ఫిర్యాదుతో వంశీ, ప్రేమ్, ఉదయ్, యాకూబ్, ప్రసాద్, అనిల్, నాగేశ్వరరావులపై కేసు నమోదైంది. కేసును సీఐ దర్యాప్తు చేస్తున్నారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడి

పినపాక, అక్టోబర్18: కోడిపందేల స్థావరంపై ఏడూళ్లబయ్యారం పోలీసులు దాడిచేసి 8మోటర్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ బయ్యారం ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సింగిరెడ్డిపల్లి పంచాయతీ బిసివారిగూడెం గ్రామ సమీపంలో శుక్రవారం కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 8 మోటార్ సైకిళ్లతో పాటూ రూ.3వేల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

గోదావరిలో మునిగిన కుటుంబాన్ని కాపాడిన ఫొటోగ్రాఫర్లు


గోదావరిలో మునిగిన వారిని ఒడ్డుకు తీసుకువచ్చిన ఫొటోగ్రాఫర్

భద్రాచలం, అక్టోబర్ 18: అస్థికలు కలిపేందుకు గోదావరి నదిలో దిగిన ఓ కుటుంబాన్ని ఫొటోగ్రాఫర్లు రక్షించిన ఘటన శుక్రవారం భద్రాచలం గోదావరి వద్ద చోటు చేసుకుంది. ఫొటోగ్రాఫర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందుకు చెందిన ఓ కుటుంబం భద్రాచలం గోదావరిలో అస్థికలు కలిపేందుకు వచ్చి అస్థికలు కలిపిన అనంతరం స్నానం చేసేందుకు గోదావరి నదిలోకి వెళ్లగా లోతు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయారు. దీంతో అక్కడున్న వారంతా కేకలు వేయడంతో అక్కడ ఫొటోలు తీస్తున్న ఫొటోగ్రాఫర్లు ప్రసాద్, లక్ష్మణ్ గోదావరి నదిలో మునిగిపోతున్న వారిని రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు.

తూరుబాకలో పూరిల్లు దగ్ధం


దగ్ధమైన పూరిల్లు

దుమ్ముగూడెం, అక్టోబర్ 18: మండలంలోని తూరుబాక గ్రామంలో శుక్రవారం పూరిల్లు దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో బూరం వెంకటేశ్వర్లుకు చెందిన పూరిల్లు అకస్మాత్తుగా దగ్ధమైంది. వెంకటేశ్వర్లు, కుటుంబసభ్యులు ఇంట్లో ఉదయం దీపారాధన చేసి పొలం పనులకు వెళ్లగా ప్రమాదవశాత్తు దీపం అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఇంట్లో సామగ్రి స్వల్పంగా కాలిపోయింది. రూ.20 వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.

టిప్పర్ బోల్తా

చంద్రుగొండ, అక్టోబర్ 18: అతి వేగంతో వెళ్తున్న కంకర టిప్పర్ బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు.. సత్తుపల్లి నుంచి కొత్తగూడెం వైపు అతి వేగంతో వెళ్తున్న కంకర(చిప్స్) లారీ, మండలంలోని మద్దుకూరు గ్రామ మూలమలుపు పక్కన ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ వద్ద శుక్రవారం సాయంత్రం బోల్తా పడింది. లారీ డ్రైవర్‌కు, క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మూలమలుపు వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

దమ్మపేటకు ముగ్గురు పశు వైద్యులు

దమ్మపేట రూరల్, అక్టోబర్ 18: మండలానికి ముగ్గురు పశు వైద్యులు నియమితులయ్యారు. పశు వైద్యాధికారిగా డాక్టర్ యు.తేజారాణి, పట్వారిగూడేనికి డాక్టర్ ఎం.ప్రశాంత్, నాగుపల్లికి డాక్టర్ ఏలేటి శ్యామ్ నియమితులయ్యారు. వీరు త్వరలోనే విధుల్లో చేరనున్నారు. దమ్మపేట పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్‌బాబు ఇప్పటికే బదిలీ కావడంతో వినాయకపురం పశు వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు.

బదిలీ ఉద్యోగికి సన్మానం

ములకలపల్లి, అక్టోబర్ 18: ఇటీవల బదిలీ అయిన టీజీ ఎన్‌పీడీసీఎల్ ఏఈ లక్ష్మినారాయణను ములకలపల్లిలో స్థానికులు శుక్రవారం సన్మానించారు. నాయకులు నరాటి ప్రసాద్, పువ్వాల మంగపతి, శనగపాటి సీతారాములు, కరుటూరి కృష్ణ, పేటేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.